| అపొస్తలుల కార్యములు 19వ అధ్యాయము | | Acts 19 |
|---|---|---|
| అపొల్లో కొరింథులో నున్నపుడు జరిగిన దేమనగా, పౌలుపై ప్రదేశములలో సంచరించి ఎఫెసునకు వచ్చి, కొందరు శిష్యులను చూచి - మీరు విశ్వసించినప్పుడు పరిశుద్ధాత్మను | 1 | And it came to pass, that, while Apollos was at Corinth, Paul having passed through the upper coasts came to **Ephesus**: and finding certain disciples. Rev 2:1 |
| పొందితిరా? అని వారి నడుగగా, వారు - పరిశుద్ధాత్మ దున్నాడన్న సంగతియే మేము వినలేదని చెప్పిరి. అప్పుడతడు | 2 | He said unto them, Have ye received the Holy Ghost since ye believed? And they said unto him, We have not so much as heard whether there be any Holy Ghost. |
| ఆలాగైతే మీరు దేనిని బట్టి బాప్తిస్మము పొందితిరని అడుగగా, వారు - యోహాను బాప్తిస్మమును బట్టియే అని చెప్పిరి. | 3 | And he said unto them, Unto what then were ye baptized? And they said, Unto John's baptism. |
| అందుకు పౌలు - యోహాను తన వెనుక వచ్చు వాని యందు అనగా యేసునందు విశ్వాసముంచవలెనని ప్రజలతో చెప్పుచు, మారుమనస్సు విషయమైన బాప్తిస్మమిచ్చెనని చెప్పెను. వారు ఆ మాటలు | 4 | Then said Paul, John verily **baptized** with the baptism of repentance, saying unto the people, that they should believe on him which should come after him, that is, on ChristJesus. Matt 3:6, John 1:25, John 3:23, Acts 1:5, Acts 10:37 |
| విని ప్రభువైన యేసు నామము నందు బాప్తిస్మము పొందిరి. | 5 | When they heard this, they were baptized in the name of the Lord Jesus. |
| తరువాత పౌలు వారి మీద చేతులుంచగా పరిశుద్ధాత్మ వారి మీదికి వచ్చెను. అప్పుడు వారు భాషలతో మాటలాడుచు ప్రవచించుటకు మొదలు పెట్టిరి. | 6 | And when Paul had laid his hands upon them, the Holy Ghost came on them; and they spake with tongues, and prophesied. |
| వారందరు ఇంచుమించు పన్నెండుగురు పురుషులు. | 7 | And all the men were about twelve. |
| తర్వాత అతడు సమాజమందిరములోనికి వెళ్లి ప్రసంగించుచు, దేవుని రాజ్యమును గూర్చి తర్కించుచు, ఒప్పించుచు, ధైర్యముగా మాటలాడుచు మూడు నెలలు గడిపెను. | 8 | And he went into the synagogue, and spake boldly for the space of three months, disputing and persuading the things concerning the kingdom of God. |
| అయితే కొందరు కఠిన పరచ బడిన వారై, యొప్పుకొనక జనసమూహము యెదుట ఈ మార్గమును దూషించు చున్నందున అతడు వారిని విడిచి, శిష్యులను ప్రత్యేకపరచు కొని ప్రతిదినము తురన్ను అను ఒకని పాఠశాలలో | 9 | But when **divers** were hardened, and believed not, but spake evil of that way before the multitude, he departed from them, and separated the disciples, disputing daily in the school of one Tyrannus. |
| తర్కించుచు వచ్చెను. రెండేండ్ల వరకు ఈలాగు జరిగెను. గనుక యూదులేమి గ్రీసు దేశస్థులేమి ఆసియలో కాపురమున్న వారందరును ప్రభువు వాక్యము వినిరి. మరియు | 10 | And this continued by the space of two years; so that all they which dwelt in Asia heard the word of the Lord Jesus, both Jews and Greeks. |
| దేవుడు పౌలు చేత విశేషమైన అద్భుతములు చేయించెను. | 11 | And God wrought special miracles by the hands of Paul: |
| అతని శరీరమునకు తగిలిన చేతి గుడ్డలైనను నడికట్లయినను రోగుల యొద్దకు తెచ్చినప్పుడు రోగములు వారిని విడిచెను, దయ్యములు కూడ వదలిపోయెను. | 12 | So that from his body were brought unto the sick handkerchiefs or aprons, and the diseases departed from them, and the evil spirits went out of them. |
| అప్పుడు దేశ సంచారులును మాంత్రికులునైన కొందరు యూదులు - పౌలు ప్రకటించు యేసు తోడు, మిమ్మును ఉచ్చాటన చేయుచున్నాను అను మాట చెప్పి దయ్యములు పట్టిన వారి మీద ప్రభువైన యేసు నామమును ఉచ్చరించు | 13 | Then certain of the vagabond Jews, exorcists, took upon them to call over them which had evil spirits the name of the **LORD** Jesus, saying, We adjure you by Jesus whom Paul preacheth. Hos 8:2, Matt 7:21 |
| టకు పూనుకొనిరి. యూదుడైన స్కెవయను ఒక ప్రధాన యాజకుని కుమారులు ఏడుగురు ఆలాగు చేయుచుండిరి. | 14 | And there were seven sons of one Sceva, a Jew, and chief of the priests, which did so. |
| అందుకు ఆ దయ్యము నేను యేసును గుర్తెరుగుదును, పౌలును కూడ యెరుగుదును, గాని మీరెవరని అడుగగా- | 15 | And the evil spirit answered and said, Jesus I know, and Paul I know; but who are ye? |
| ఆ దయ్యము పట్టినవాడు యెగిరి, వారి మీదపడి వారి ఇద్దరిని లొంగదీసి గెలిచెను అందుచేత వారు దిగంబరులై గాయము తగిలి ఆ యింట నుండి పారిపోయిరి. | 16 | And the man in whom the evil spirit was leaped on them, and overcame them, and prevailed against them, so that they fled out of that house naked and wounded. |
| ఈ సంగతి ఎఫెసులో కాపురమున్న సమస్తమైనయూదులకును గ్రీసు దేశస్థులకును తెలియవచ్చినప్పుడువారికందరికిభయము కలిగెను గనుక ప్రభువైన యేసు నామము ఘనపరచబడెను. | 17 | And this was known to all the Jews and Greeks also dwelling at Ephesus; and fear fell on them all, and the name of the Lord Jesus was magnified. |

| | | |
|---|---|---|
| విశ్వసించినవారు అనేకులు వచ్చి తాము చేసిన వాటిని తెలియజేసి ఒప్పుకొనిరి. మరియు మాంత్రిక | 18 | And many that believed came, and confessed, and shewed their deeds. |
| విద్య నభ్యసించిన వారనేకులు తమ పుస్తకములు తెచ్చి, అందరి యెదుట వాటిని కాల్చి వేసిరి. వారు లెక్క చూడగా, వాటి వెల యేబది వేల వెండి రూకలాయెను. | 19 | Many of them also which used curious arts brought their books together, and burned them before all men: and they counted the price of them, and found it fifty thousand pieces of silver. |
| ఇంత ప్రభావముతో ప్రభువు వాక్యము ప్రబలమై వ్యాపించెను. | 20 | So mightily grew the word of God and prevailed. |
| ఈలాగు జరిగిన తరువాత పౌలు మాసిదోనియ అకయ దేశముల మార్గమున వచ్చి యెరూషలేమునకు వెళ్లవలెనని మనస్సులో నుద్దేశించి – నేనక్కడికి వెళ్లిన తరువాత రోమా | 21 | After these things were ended, Paul purposed in the spirit, when he had passed through Macedonia and Achaia, to go to Jerusalem, saying, After I have been there, I must also see Rome. |
| కూడ చూడవలెననుకొనెను. అప్పుడు తనకు పరిచర్య చేయు వారిలో తిమోతి ఎరస్తు అనువారి ఇద్దరిని మాసిదోనియకు పంపి తాను ఆసియలో కొంత కాలము నిలిచియుండెను. | 22 | So he sent into Macedonia two of them that ministered unto him, **Timotheus** and Erastus; but he himself stayed in Asia for a season. 1st Cor 4:17, 2nd Cor 1:19, 1st Tim 1:2 |
| ఆ కాలమందు క్రీస్తు మార్గమును గూర్చి చాల అల్లరి కలిగెను. | 23 | And the same time there arose no small stir about that way. |
| ఏలాగనగా – దేమేత్రి అను ఒక కంసాలి అర్తెమిదేవికి వెండి గుళ్లను చేయించుటవలన ఆ పని వారికి మిగుల లాభము కలిగించుచుండెను. | 24 | For a certain man named Demetrius, a silversmith, which made silver shrines for Diana, brought no small gain unto the craftsmen; |
| అతడు వారిని అట్టి పని చేయు ఇతరులను జమ గూర్చి –అయ్యలారా, ఈ పని వలన మనకు జీవనము బహు బాగుగా జరుగుచున్నదని మీకు తెలియును. | 25 | Whom he called together with the workmen of like occupation, and said, Sirs, ye know that by this craft we have our wealth. |
| అయితే చేతులతో చేయబడినవి దేవతలు కావని ఈ పౌలు చెప్పి, ఎఫెసులో మాత్రము కాదు, దాదాపు ఆసియ యందంతటను బహు జనమును ఒప్పించి, త్రిప్పియున్న సంగతి మీరు చూచియు వినియు ఉన్నారు, | 26 | Moreover ye see and hear, that not alone at Ephesus, but almost throughout all Asia, this Paul hath persuaded and turned away much people, saying that they be no **gods**, which are made with hands: Gen 31:30, Josh 24:2, Judg 18:24, Psa 115:4, Isa 44:10 |
| మరియు ఈ మన వృత్తియందు లక్ష్యము తప్పి పోవుటయే గాక మహాదేవియైన అర్తెమి దేవి యొక్క గుడి కూడ తృణీకరింపబడి, ఆసియ యందంతటను భూలోకమందును పూజింపబడు చున్న ఈమె యొక్క గొప్ప తనము తొలగిపోవునని భయము తోచుచున్నదని వారితో చెప్పెను. | 27 | So that not only this our craft is in danger to be set at nought; but also that the temple of the great goddess Diana should be despised, and her magnificence should be destroyed, whom all Asia and the **world** worshippeth. |
| వారు విని రౌద్రముతో నిండిన వారై, – ఎఫెసీయుల అర్తెమి దేవి మహాదేవియని కేకలు వేసిరి. | 28 | And when they heard these sayings, they were full of wrath, and cried out, saying, Great is Diana of the Ephesians. |
| పట్టణము బహు గలిబిలిగా నుండెను. మరియు వారు పౌలుతో ప్రయాణమై వచ్చిన మాసిదోనియవారైనగాయియును అరిస్తార్కును పట్టుకొని దొమ్మిగా నాటకశాలలో చొరబడిరి. | 29 | And the whole city was filled with confusion: and having caught Gaius and Aristarchus, men of Macedonia, Paul's companions in travel, they rushed with one accord into the theatre. |
| పౌలు జనుల సభ యొద్దకు వెళ్లదలచెను గాని శిష్యులు వెళ్ల నీయలేదు. | 30 | And when Paul would have entered in unto the people, the disciples suffered him not. |
| మరియు ఆసియ దేశాధికారులలో కొందరు అతనికి స్నేహితులై యుండి అతని యొద్దకు వర్తమానము పంపి, నీవు నాటకశాలలోనికి వెళ్లవద్దని అతని వేడుకొనిరి. | 31 | And certain of the chief of Asia, which were his friends, sent unto him, desiring him that he would not adventure himself into the theatre. |
| ఆ సభ గలిబిలిగా నుండెను గనుక కొందరీలాగున కొందరాలాగున కేకలు వేసిరి. తామెందు నిమిత్తము కూడుకొనిరో చాలమందికి తెలియలేదు. | 32 | Some therefore cried one thing, and some another: for the assembly was confused: and the more part knew not wherefore they were come together. |
| అప్పుడు యూదులు అలెక్సంద్రును ముందుకు త్రోయగా కొందరు సమూహములో నుండి అతనిని యెదుటికి తెచ్చిరి. అలెక్సంద్రు సైగచేసి జనముతో సమాధానము చెప్పుకొన వలెనని యుండెను. | 33 | And they drew Alexander out of the multitude, the Jews putting him forward. And Alexander beckoned with the hand, and would have made his defence unto the people. |
| అయితే అతడు యూదుడని వారు తెలిసికొనినప్పుడు అందరును ఏక శబ్దముతో | 34 | But when they knew that he was a Jew, all with one voice about the space of two hours cried out, Great is Diana of |

| | | |
|---|---|---|
| రెండు గంటల సేపు ఎఫెసీయుల అర్తెమిదేవి మహాదేవి అని కేకలు వేసిరి. | | the Ephesians. |
| అంతట కరణము సమూహమును సముదాయించి, - ఎఫెసీయులారా, ఎఫెసీయుల పట్టణము అర్తెమి మహా దేవికిని, ద్యుపతి యొద్దనుండి పడిన మూర్తికిని పాలకురాలై యున్నదని తెలియనివాడెవడు? | **35** | And when the townclerk had appeased the people, he said, Ye men of Ephesus, what man is there that knoweth not how that the city of the Ephesians is a worshipper of the great goddess Diana, and of the image which fell down from Jupiter? |
| ఈ సంగతులు నిరాక్షేపమైనవి గనుక మీరు శాంతము కలిగి ఏదియు ఆతుర పడి చేయకుండుట అవశ్యకము. | **36** | Seeing then that these things cannot be spoken against, ye ought to be quiet, and to do nothing rashly. |
| మీరు ఈ మనుష్యులను తీసుకొని వచ్చితిరి. వీరు గుడి దోచినవారు కారు, మన దేవతను దూషింపనూ లేదు. | **37** | For ye have brought hither these men, which are neither robbers of churches, nor yet blasphemers of your goddess. |
| దేమేత్రికిని అతనితో కూడనున్న కంసాలులకును ఎవని మీదనైనను వ్యవహారమేమైన యున్న యెడల న్యాయసభలు జరుగుచున్నవి, అధిపతులున్నారు గనుక వారు ఒకరితో | **38** | Wherefore if Demetrius, and the craftsmen which are with him, have a matter against any man, the law is open, and there are deputies: let them implead one another. |
| నొకరు వ్యాజ్యెమాడవచ్చును. అయితే మీరు ఇతర సంగతులను గూర్చి ఏమైనను విచారణ చేయవలెనని యుంటే అది క్రమమైన సభలో పరిష్కారమగును. | **39** | But if ye enquire any thing concerning other matters, it shall be determined in a lawful assembly. |
| మనము ఈ గలిబిలిని గూర్చి చెప్పదగిన కారణమేమియు లేనందున నేడు జరిగిన అల్లరిని గూర్చి మసలను విచారణలోనికి తెచ్చెదరేమోయని భయమగుచున్నది. | **40** | For we are in danger to be called in question for this day's uproar, there being no cause whereby we may give an account of this concourse. |
| ఇట్లు గుంపు కూడినందుకు తగిన కారణము చెప్పజాలమని వారితో అనెను. అతడీలాగు చెప్పి సభను ముగించెను. | **41** | And when he had thus spoken, he dismissed the assembly. |